


# నవభూమి

## జిల్లా అనుబంధం

08 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in

# వాహ్వా ట్రైబల్ మ్యూజియం

- పిఓ రాహుల్‌కు గవర్నర్ అభినందనలు
- ట్రైబల్ మ్యూజియాన్ని ప్రారంభించిన గవర్నర్
- గిరిజన సాంప్రదాయ స్వాగతం,
- గిరిజన సంస్కృతి గొప్పది: గవర్నర్



**భద్రాచలం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ కు ఐటీడీఏ వద్ద గిరిజన సంప్రదాయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తువులను చూసి గవర్నర్ ఐటీడీఏ పీవో రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించారు. భావితరాలకు ఇవి ఎంతగానో



ఉపయోగపడతాయని గవర్నర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. గిరిజనులను ఇంకా అన్ని విధాల అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ ఈ సందర్భంగా పిఓ కు తెలిపారు. ఇంకా ట్రైబల్ మ్యూజియంను ఆధునికరించాలని కోరారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన కళాఖండాలను తయారు చేస్తున్న గిరిజనులకు వాటిని సందర్శకులకు విక్రయించి ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ట్రైబల్ మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మట్టి ఇల్లులు, ట్రెడిషనల్



హౌస్ లు వీక్షించి గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలను చవిచూసి మరల భద్రాచలం వచ్చినప్పుడు తప్పనిసరిగా గిరిజన వంటకాలను తనివి తీర భోజనం చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ ఫోటో దిగి అక్కడున్న వారిని ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ



వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎస్పీలతో మంత్రి తుమ్మల ఫోటో వైరల్

**కొత్తగూడెం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** సహజంగా నే జిల్లా అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచి సంబంధాలు కలిగి ఉంటారు. వారితో పెద్దగా ఘర్షణకు దిగరు. దీనితో ప్రజా సంబంధాలతో పాటు పనులు ఎలా చక్కబెట్టాలో తుమ్మలకు బాగా తెలుసు. శ్రీ రామ నవమి ఉత్సవం, ఆదివారం భద్రాచలంలో జరిగిన సీఎం పర్యటన, శ్రీ సీతారామ చంద్ర కల్యాణ క్రతువు ఎటువంటి లోటు లేకుండా జరిగింది. దీనితో తుమ్మల సంతోషంగా ఉన్నారు. దీనితో సోమవారం గవర్నర్ పర్యటన సందర్బంగా ఆయన కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి చేతుల్లో చేతులు వేసి నడుస్తూ,



నవ్వులు చిందిస్తున్న ఫోటో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది

# రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం





స్వాగతం పలికిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తదితరులు

**భద్రాచలం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం శ్రీరాముని మహా పట్టాభిషేకానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ కు ఘనంగా

# సింగరేణి నీటిబిందువు జల సింధువు

- సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు, అభివృద్ధి
- భూగర్బ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక
- నీటి కుంటలుగా మూత పడిన ఓసి సంపులు
- సింగరేణి సీఎండీ బలరామ్ ఆదేశాలు





**కొత్తగూడెం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి సింగరేణి నీటిబింధువు – జల సింధువు అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్ ఏరియాల జీఎం లతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం,సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు– జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు ,సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు

సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని నిర్ణయించారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పైవిధంగా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగా చేపట్టాలని నిర్ణయించారు. అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు. పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు. సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు.కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.



# నాగబాబు కుమార్తె నిహారిక కారుకు

# తృటిలో తప్పిన ప్రమాదం

# కనకగిరి అటవీ ప్రాంతాన్ని సందర్శించిన ఎఫ్‌డీఓ



**జూలూరుపాడు,ఏప్రిల్ 07 (నవభూమి ప్రతినిధి)-** జూలూరుపాడు అటవీ రెంజి పరిధి నందు సూరారం గ్రామ సమీపంలో గల కనకగిరి రిజర్వ్ అటవీ ప్రాంతాన్ని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజినల్ అధికారి కోటేశ్వర రావు సోమవారం పరిశీలించారు. వేసవి కాలంలో అటవీ జంతులు పక్షుల దాహార్తి తీర్చేందుకు నీటి వసతి ఏర్పాట్లు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. తదుపరి అనంతారం గ్రామం నుండి నల్లబండ బోడు గ్రామం వరకు రోడ్డు వెంబడి నాటిన మొక్కలు ఎవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించి మొక్కల పెరుగుదలకు తీసుకోవలసిన చర్యల గురించి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ ప్రసాద రావు గుండెపూడి డి ఆర్ ఓ షేక్ నాసుర్ భీ, స్థానిక సెక్షన్ అధికారి హనుమంతు, బీటు అధికారులు కిషన్,శ్రీలత పాల్గొన్నారు

# శ్రీ కాంత్ ఆకాల మృతి సిపిఎం సంతాపం



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 7:** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్ర శ్రీ కాంత్ ఆకాల మృతికి సిపిఎం గార్ల మండల సోమవారం సంతాపం వ్యక్తం చేసింది. స్థానిక మంగపతిరావు భవనంలో ఏర్పాటుచేసిన శ్రీ కాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పురోభివృద్ధితో పాటు ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు సాగిస్తూ ప్రజల మనసుల్లో చిరస్మరణీయమైన స్థానం పొందారన్నారు. ఆయన పోరాట పటిమలను స్పూర్తితో నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు ఈశ్వర లింగం, నాగమణి, ఉపేందర్, ఎల్లయ్య, రామకృష్ణ, వీర భద్రం, మహేశ్వర రావు, సుజాత, తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్సజెండర్స్‌కు ఉచిత బియ్యం పంపిణి

**కొత్తగూడెం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఉన్న ట్రాంజెండర్స్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్య%శీ% ను సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు.



# ఆదర్శ దంపతులకు ప్రత్యేక ఉగాది పురస్కారాలు

- ఉత్తమ గృహిణిగా మద్దిశెట్టి పద్మ
- విద్యారత్న అవార్డుతో డాక్టర్ మద్దిశెట్టిని
- సన్మానించి బిట్ బిట్ డాన్స్ అకాడమీ





**జూలురుపాడు,ఏప్రిల్ 07 (నవభూమి ప్రతినిధి)-** వారిద్దరిది ఒకే మాట ఒకే బాట.ఒకరినొకరు గౌరవించుకోనుటలో వారికి వారే సాటి.ప్రతి పురుషుని విజయం వెనుక స్త్రీ ఉంటుందని బహుశా ఇటువంటి జంటను చూసి పెద్దలు చెప్పిఉంటారు అనిపిస్తుంది.తన ముగ్గురు బిడ్డలను ప్రయోజకులుగా చేసి వివాహాలు జరిపి జీవితంలో స్థిర పడే విధంగా ఇద్దరు కలసి కృషి చేశారు. శేష జీవితం లో తన తొంబై ఏళ్ల మాతృ మూర్తికి సేవలందిస్తూ కంటికి రెప్పలా కాపాడు తున్నారు.తొలి,మలి సంధ్యలలో తోట పనితో సేదతీరుతూ ప్రకృతి జీవనం సాగిస్తున్నారు.వారే మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు,పద్మ దంపతులు. విధి నిర్వహణలో ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దుటలో మద్దిశెట్టి చూపిన ప్రతిభకు నిదర్శనంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక సంస్థలు పలు అవార్డులు, పురస్కారాలు అందించి సన్మానిస్తున్నాయి. తాజాగా శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని పట్టణములో రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు బిట్ బిట్ డాన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రముఖ నాట్య గురువు దేవా ఆధ్వర్యంలో జరిగిన




సన్మాన సభలో డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు కు స్ఫూర్తి విద్యా రత్న అవార్డును బహూకరించారు.మద్దిశెట్టి జీవితంలో సగ భాగమైన ఆయన సతీమణి పద్మ కుటుంబ బాధ్యతలు క్రమశిక్షణ తో సక్రమంగా నిర్వర్తించడం వలన విధి నిర్వాహణలో మద్దిశెట్టి విజయం సాధించడానికి ఆమె చేసిన కృషి ఎనలేనిదని భావించి ఆమెను ఉత్తమ గృహిణి అవార్డుతో సత్కరించి సన్మానించారు.ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపిక బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటు తన సతీమణిని అవార్డుతో సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఇంతటి గొప్ప విజయాలు సాధించటానికి ఆమె కృషి మరువ లేనిదని అన్నారు.కుటుంబ బాధ్యతలు పిల్లలను ప్రయోజకులు గా తీర్చిదిద్దిన ఖ్యాతి ఆమెకే దక్కిందన్నారు. తన కృషితోనే ఇన్ని విజయాలు దక్కాయని ఆమెను ప్రశంసించారు.ఈ సమాచారం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆది దంపతులను పోలిన తమ గురువు కుటుంబానికి అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్,దాసరి రామస్వామి, జబ్బార్ ఖాన్,అంబటి కనకయ్య,వీర్ల ప్రతాప్, మాతంగి శ్రీనివాస్,పులిపాక లత,యూట్యూబ్ గాయని,సినీనటి వర్షిణి,గాయకులు నాగరాజు పాల్గొన్నారు

# కార్మిక నేతగా రాష్ట్ర స్థాయికి ఎదిగిన గోపాలరావు

- టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియామకం

**జూలురుపాడు,ఏప్రిల్ 07 (నవభూమి ప్రతినిధి)** సి పి ఐ (ఎం ఎల్)పార్టీ మాస్ లైన్ అనుబంధ టి యు సి ఐ విభాగం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఏదులాపురం గోపాలరావు ఎన్నికయ్యారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర రెండవ మహాసభలలో ఈ మేరకు ప్రకటన విడుదల చేసినట్లు గోపాలరావు తెలిపారు.మండల పరిధిలోని జడలచింత గ్రామంలో జన్మించిన ఏదులాపురం ఉన్నత విద్యల ను అభ్యసించి వామ పక్ష భావజాలం వైపు ఆకర్షితులయ్యారు. పి డి ఎస్ యు విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. పి ఓ ఎల్ యువజన సంఘం నాయకునిగా అనేక పోరాటాలలో పాలు పంచుకున్నారు.న్యాయ విద్యను అభ్యసించి కూడా ఆయన గత అనేక సంవత్సరాలుగా నాయకుని గా ప్రజా సంఘాలలో పని చేస్తూ ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. కుటుంబ పరంగా ఎన్నో సమస్యలతో సతమత మౌతున్న ఆయన మాత్రం ప్రజా సేవకే మొదటి ప్రాధాన్యత ఇస్తారు.ఆర్థిక లేమితో కడుపు మాడుతున్నా పంటి బిగువుతో కార్మికుల కోసం కృషి చేస్తున్నారు. మండల,జిల్లా స్థాయిలో అనేక సమస్యలపై స్పందిస్తూ పేద ప్రజల గొంతుకై నినదిస్తున్నారు.ప్రజా సంఘం లో పూర్తి స్థాయి కార్యకర్తగా కొనసాగుతూ భద్రాద్రి జిల్లా కార్మిక నాయకునిగా ప్రజలకు అందుబాటులో



ఉంటారు.గత కొంత కాలంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ఉద్యమిస్తున్నారు. పార్టీ ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ పేటలో జరిగిన రాష్ట్ర మహా సభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణకు రూప కల్పన కు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ప్రతినిధుల మహాసభలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి సూర్యం, ఉపాధ్యక్షులు హన్మేష్ ల సమక్షంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నట్లు గోపాలరావు తెలిపారు.తనతో పాటు జిల్లా నుంచి మణుగూరు కు చెందిన ముత్తయ్య ను రాష్ట్ర కమిటీ సభ్యుడు గా ఎన్నుకున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్మికులకు ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు కూడా నెల నెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని గోపాలరావు పిలుపునిచ్చారు.

# శ్రీనివాస్‌ను సన్మానించిన గవర్నర్ జిష్ణుదేవ్

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 7:** హైదరాబాదులో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ పల్లె సృజన, గ్రామ భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని తను తయారుచేసిన ఇన్నోవేషన్ ని ప్రదర్శించి నందుకు గాను ఖమ్మం జిల్లా ఖమ్మం 49వ డివిజన్ మామిళ్లగూడెం ప్రాంతానికి చెందిన వెల్లే శ్రీనివాస్‌కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జ్ఞాపికను అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సామాజిక సేవను గవర్నర్ బిష్ణూ ప్రశంసించారు.



## శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో డిసిహెచ్ఎస్ రవిబాబు ఆధ్వర్యంలో భక్తులకు వైద్య సేవలు







**భద్రాచలం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** అత్యంత వైభవంగా రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలు ఆదివారం శ్రీరాముని కళ్యాణం, సోమవారం శ్రీరాముని పట్టాభిషేకం జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమాలు నిర్వహించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, రాష్ట్ర గవర్నర్ రెండు రోజుల కార్యక్రమం లో పాల్గొన్న విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ జితీష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. ఏర్పాట్లలో భాగంగా ప్రధాన భూమికగా ఉన్న వైద్య సేవలు. వైద్య సేవలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డి సి హెచ్ ఎస్ జి. రవిబాబు ఆధ్వర్యంలో వందలాది మంది వైద్య సిబ్బంది పాల్గొని భక్తులకు వైద్య సేవలు అందించారు. వైద్య సేవలలో భద్రాచలం ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ, ఇల్లందు ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్షవర్ధన్ వివిధ ప్రాంతాల నుండి వైద్యులు సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న లక్షలాది మంది భక్తులలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందించడంలో డి సి హెచ్ రవి బాబు విశేష కృషి చేశారు

## నేడు కోయగూడెంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**టేకులపల్లి ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి :** రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేర్చడానికి గాను వారికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపట్టింది. అందులో భాగంగా టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొంటారని స్థానిక తహసిల్దార్ నాగభవాని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం తర్వాత లచ్చగూడెం గ్రామంలో ఒక లబ్ధిదారుడి ఇంటిలో ఎమ్మెల్యే, కలెక్టర్ సన్న బియ్యం భోజనం చేయనున్నారు

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సదస్సు





**కొత్తగూడెం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశు రాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ తో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు, అలాగే శారీరక శ్రమ అనగా వ్యాయామం తప్పనిసరిగా వారి వెసులుబాటును బట్టి ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు.

డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు, అని అనగా తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మరి ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ప్రసూతి సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆహారపు అలవాట్లను, పాటించవలసిన వ్యాయామాలను వివరించారు అలాగే చిన్నపిల్లల మరణాల రేటు ను పరిశీలిస్తే ఎక్కువ శాతం 28 రోజుల లోపు వయస్సు గల శిశువుల మరణాలే ఎక్కువగా ఉన్నాయని కాబట్టి ఆ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రతి ఒక్కరికి ఈ విషయాలపై అవగాహన ఉండాలని హాజరైన ఉద్యోగులకు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ కే.సౌజన్య, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, డాక్టర్ ఎం.పరశు రాములు, మెడికల్ సూపర్డెంట్, డాక్టర్ డి.లలిత, హెల్త్ ఆఫీసర్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా మరియు జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామనవమి, పట్టాభిషేకం వేడుకలు విజయవంతం

■ జిల్లా అధికారులకు అభినందనలు తెలిపిన దేవాదాయ కమిషనర్ శ్రీధర్





**భద్రాచలం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. చర్యలు చేపట్టారని, సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

## నాణ్యతలో రాజీ పడొద్దు: ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ఏప్రిల్ 7 నవభూమి:** మందలపల్లి సెంటర్ నుంచి దమ్మపేట మండలకేంద్రం చివరి వరకు జరుగుతున్న సెంటర్ లైటింగ్ డివైడర్ పనులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడకుండా డివైడర్ నిర్మాణం కొనసాగించాలన్నారు రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు



## కార్మికోద్యమ శిఖరం బీటీ రణదీవే




**కొత్తగూడెం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** కార్మికు ఉద్యమ పితామహుడు భేటీ రణధీవే ఆశయ సాధన కోసం, ఆయన కలల సాకారం కోసం ప్రతి కార్మికుడు ఉద్యమించాలనీ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు డి వీరన్న, సూరం ఐలయ్య , భూక్య రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక సింగరేణి అడ్డాల మీద సోమవారం అమరజీవి బిటి రణదీవే వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న, ఐలయ్య, రమేష్ మాట్లాడుతూ కార్మిక ఉద్యమం నిర్మాతల్లో ఒకరైన బీటీ రణదీవే కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశాడని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రైవేటు యాజమాన్యాలను నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కుల కాలరాస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ బీటీ రణదీవే అని వారు అన్నారు . ఆనాడు బి.టి. రణధీర ఇచ్చిన పిలుపులో భాగంగా భారతదేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గం కార్మికుల హక్కుల కోసం సాధన కోసం అనేక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర ఉందన్నారు. ఆ చరిత్రను తిరిగి పునర్ నిర్మించడానికి నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు భూక్య రమేష్, గుగులోత్ సక్రం, భంగి, భాస్కర్, ప్రభాకర్, రాణి, స్వాతి, వెంకటేష్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రం ప్రారంభించిన జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లెందు ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు కక్షిదారుల యొక్క దాహర్తి తీర్చడం కోసం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దూర ప్రాంతం నుంచి కోర్టు వచ్చే కక్షిదారులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ముఖ్యంగా వయోవృద్ధులు, పిల్లలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. మున్ముందు ఎండ తీవ్రత ఎక్కువ పెరిగే అవకాశాలు ఉన్నందున కక్షి దారులు మంచినీటి కోసం ఈ చలివేంద్ర సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా వారు తెలిపినారు.. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సంయుక్త కార్యదర్శి సిహెచ్ నవీన్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, దంతాల ఆనంద్, కొండ నారాయణ, కలవల సుధాకర్, టి. మహేశ్వరరావు, పి. జయ ప్రకాష్, బి.రవికుమార్, పి.ధనంజయరావు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు రైళ్లను నిలపాలని బిజెపి నాయకుల వినతి

**రామకృష్ణాపూర్- నవభూమి-** పట్టణంలోని స్థానిక రవీంద్రఖని రైల్వే స్టేషన్ లో పలు రైళ్లను నిలపాలని పట్టణ బిజెపి అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ముల్ల పోశం ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల కమర్షియల్ ఇన్స్పెక్టర్ కు వినతి అందజేశారు.బల్లర్షా-కాజిపేట్, అండమాన్ -చెన్నై, కాగజనగర్- తిరుపతి ఎక్స్ప్రెస్ రైళ్లను నిలపాలని కోరారు.అలాగే రైల్వే స్టేషన్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలనీ వినతిలో కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు శెట్టి రమేష్ పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

■ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం





**గుండాల ఏప్రిల్ 7 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం కాచనపల్లి గ్రామంలోని రేషన్ షాప్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి స్వయంగా లబ్ధిదారులకు బియ్యం అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ ఒక చారిత్రాత్మక విప్లవం అని అన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వాడికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం నీరు పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్న బియ్యం ఎంతో విజయవంతంగా నిలిచిందని, అలాగే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి రేషన్ కార్డులు ద్వారా దాదాపు 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయటానికి 13 వేల 500 కోట్లు ఖర్చు అవుతుందని, ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసి రేషన్ బియ్యం అక్రమ రవాణాని అరికట్టాలనే ఉద్దేశంతో అందిస్తున్న ఈ సన్న బియ్యం పేద ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, డైరెక్టర్ బుచ్చయ్య, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, గుండాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధార అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందు సత్యనారాయణపురం దర్గాలో అంగరంగ వైభవంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి పట్టాభిషేకం

**ఇల్లెందు టౌన్ ఏప్రిల్ 7 ( కొత్తూరు రామారావు / నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు సత్యనారాయపురం అటవీ ప్రాంతంలో ఉన్న హజరత్ నాగుల్ మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ నందు ఉన్న రామాలయంలో కులమతాలకు అతీతంగా భక్తులు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆ మర్నాడు అంటే దశమి రోజున సోమవారం శ్రీరామ పట్టాభిషేకం జరిపించడం నాగుల్ మీరా దర్గా నందు కొన్నేళ్లుగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. చైత్రశుద్ధ దశమి రోజున ప్రముఖ వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాన్ని కనుల విందుగా జరిగింది. సీతాసమేతంగా శ్రీరాముడికి ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. అనంతరం రాజదండం, రాజఖడ్గం, రాజముద్రిక ఒక్కొక్కటిగా స్వామివారికి అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దిగ్విజయంగా పూర్తి చేశారు









## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాల

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 7:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి డిమాండ్ చేశారు. గార్ల పార్టీ కార్యాలయంలో మండల నాయకుడు పోతుల నరసింహారావు అధ్యక్షతన సోమవారం జరిగిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలందరికీ అందించాలన్నారు.పార్టీతో సంబంధం లేకుండా ప్రజలకు గ్రామ సభల ద్వారా అందించాల కోరారు.పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశార. ప్రభుత్వాలు మారినా ప్రజల సమస్య పరిష్కారం కావడం లేదని,రోజులు గడుస్తున్నా సమస్య తుంగలోకే పోతుయన్నారు. పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేసే వరకు సిపిఐ పార్టీ ఉద్యమాన్ని కొనసాగించడం తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమాలు చేసే కార్యక్రమాల్లో కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి




సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి,ధూపాటి జనార్ధన్, మాగం లోకేష్, భట్టు వీరన్న, దారావత్ వీరన్న,లావుడ్య భీముడు నాయక్, సింగు రమేష్,దార్ల నాగేష్, బీమ్ల,రమేష్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రాజీవ్ యువ వికాసం పట్ల అవగాహన కల్పించాలి

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా



**పాల్వంచ ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం పట్ల ముస్లీంలకు రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాల వారీగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభూత్వాన్ని కోరారు. ఈ పథకం కింద ముస్లీంలకు రూ. 840 కోట్లు కేటాయించటం జరిగిందని, గత ప్రభుత్వంలో కూడా పలుమార్లు ధరఖాస్తు చేసినా అర్హులకు రుణాలు అందలేదనే ఉద్దేశ్యం తో ముస్లింలు రాజీవ్ యువ వికాసం పథకానికి ధరఖాస్తు చేసుకోవటానికి ఆసక్తి చూపటంలేదన్నారు. దరఖాస్తు చేసుకోవటానికి గడువు తేదీ సమీపిస్తుండటంతో జిల్లాల లోని మైనారిటీ సంక్షేమ అధికారులు తక్షణమే ఆయా నియోజకవర్గాల్లోని ముస్లీం మత పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి, యువతకు అవగాన కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. లేనిపోతే ప్రభుత్వ లక్ష్యం నెరవేరక నీరుగారే ప్రమాదం ఉందని అన్నారు.

# కళాకారుడు సుందర్‌కు ఘన సన్మానం





**ఇల్లెందు రూరల్ ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, సినీ నటులు, కళాకారుడు కామల్ల సుందర్ ను కారేపల్లి మండలం పేరేపల్లి కాంప్లెక్స్ లో ఘనంగా సన్మానించారు. పోలంపల్లి ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న సుందర్ తన విధుల్లో అంకిత భావానికి తోడు తనలో కళను గౌరవించి కారేపల్లి ఎంఈఓ జయరాజు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్యాంలాల్, చెన్నయ్య, ఇందిర, పాపాలాల్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా ప్రజాకవి జయరాజ్ సోమవారం మహబూబాబాద్ లో తాను రాసిన అవని పుస్తకాన్ని సుందర్ కు అందజేశారు. దేశవ్యాప్తంగా వివిధ భాషల్లో విడుదలై ప్రకృతి పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాంటి గొప్ప పుస్తకాన్ని, గొప్ప ప్రకృతి కవి జయరాజ్ తాను స్వయంగా తనకు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని సుందర్ అన్నారు

# అల్లుడే హంతకుడు అత్త అనుమనమే నిజమైంది

### హంతకుడుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించిన పోలీసులు

**పరిగి,ఏప్రిల్ 7 (నవభూమి)** అల్లుడే హంతకుడని ఆరోపించిన అత్త మాట నిజమైంది. ఆదివారం నాడు ఫిర్యాదురాలు అయినా బోయిని పద్మమ్మ తన భర్త చనిపోయిన విషయంలో దోమ పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా విచారణలో నిజం తేలిందని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నేరస్తుడైన ఎడ్ల మల్లేష్‌కు పెండ్లి అయి ఇద్దరు సంతానం వారు మోత్కూరు గ్రామంలో నివసిస్తుండేవారు. అతని మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు.

# మహా అన్నదానంతో ముగిసిన శ్రీరామనవమి వేడుకలు

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 7 :** శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని బురాన్ పురం భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారంతో శ్రీరామనవమి వేడుకలు ముగిసాయి. ఆలయ చైర్మన్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సోమవారం మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్ హాజరయ్యారు. సాయంత్రం ఉత్సవ మూర్తులతో స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు హాజరై పల్లకి సేవలో పాల్గొన్నారు. భక్తి పాటలు, కోలాటాల నడుమ ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. రాపర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో దేవాలయం చైర్మన్, కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ పర్యవేక్షించారు. సోమవారం మహా అన్నదానం కార్యక్రమంతో నవమీ వేడుకలు ముగిసాయి. అన్నదానం కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ ప్రారంభించారు. సుమారు 3000 మందికి అన్నదానం



చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమ వీరభద్రం, 51 డివిజన్ కార్పొరేటర్ ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి మన దేశం ప్రతీక

■ నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్





**పాల్వంచ ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** మత సామరస్యానికి మన దేశం ప్రతీకగా నిలుస్తోందని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవిస్తూ, పండుగలను కలసికట్టుగా, సుహృద్భావంతో జరుపుకోవడం భారతీయ సంస్కృతిలో భాగమని నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకఅధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ అన్నారు. సోమవారం ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో, శ్రీరామ మహా పట్టాభిషేకం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. నేటి యువత కుల, మతాలకు అతీతంగా మతసామరస్యాన్ని పాటిస్తూ, సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని, అన్ని పండుగలను కలసికట్టుగా జరుపుకుంటూ, మతసామరస్యాన్ని చాటుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుందామని, ఈర్ష్యాద్వేషాలను వదిలిపెట్టి, ఐకమత్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, ఓం



ప్రకాష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం సన్న బియ్యం పంపిణీ

■ తహశిల్దార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ

**వీపనగండ్ల ఏప్రిల్ 8 నవభూమి-** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించిన తహశిల్దార్ వరలక్ష్మి,, కల్వరాల గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు వీపనగండ్ల మండల తహశిల్దార్ వరలక్ష్మి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రజా ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే కళ్యాయణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్లు జుర్రు నరసింహ ,పెంటయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి,



సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, ఎండి అఖిల్, భాస్కర్, తిరుపతయ్య, రెవిన్యూ శాఖ అధికారులు, మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర్నులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంతో ఆనందకర జీవితం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**




**కొత్తగూడెం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగ ఆరోగ్య సమస్యలపై అవగాహనతో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన, ఆనందభరితమైన జీవితాన్ని సాగించాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. సోమవారం బాబు క్యాంప్ గవర్నమెంట్ హైస్కూల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగ జరిగిన అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతు ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యానికి మించిన సంపద లేదని అన్నారు. ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాలంటే ఖచ్చితంగా మన జీవనశైలి పద్ధతులను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం మరియు తగినంత నీరు త్రాగడం ద్వారా శారీరక పనితీరు సక్రమంగా ఉంటుందని అన్నారు.ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగ దృఢంగా ఉంటారని అన్నారు. ఒత్తిడిని అధిగమించాలంటే దైనందిన జీవితంలో యోగా తప్పనిసరి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జయలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం బాబు క్యాంపు లో ఉన్న భవిత సెంటర్ ను సందర్శించారు అక్కడ పిల్లలకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, డిప్యూటీ డెమో ఫయాజుద్దీన్, పాఠశాల హెడ్మాస్టర్ నీరజ, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, చందర్ రావు, సునందిని తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత





**చేగుంట ఏప్రిల్ 8 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం జరిగింది దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో చెక్ పంపిణీలి కార్యక్రమం చేగుంట మండలం రెడ్డి పల్లి చిన్న శివనూర్ గ్రామంలో ఆధ్వర్యంలో లిబోండ్ల రంజీత్ (రేడ్డిపల్లి) 37500 కమ్మరి వెంకటేశం ( చిన్న శివనూర్) 28000 లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు చేగుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు బొల్ల ప్రశాంత్ రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చిన్నశేన్న నర్సింలు గ్రామ నాయకులు సత్యం, తిగుళ్ళ దామోదర్, తలారి జ్ఞానేశ్వర్, తలారి వెంకటేష్, మంద నర్సింలు, తిగుళ్ల కృష్ణ, గాండ్ల పవన్, పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామకృష్ణాపూర్-నవభూమి-** నేడు విద్యుత్ సరఫరాలో ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 1గం వరకు అంతరాయం ఉండనున్నట్టు ఎడిఇ రాచకొండ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33 కెవి అందుగులపేట ఫీడరులో మరమ్మతుల కారణంగా మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీ, అందుగులపేట, పులిమడుగు బొక్కలగుట్ట గ్రామపంచాయితీలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు

# పూర్ణాహుతి చక్రస్నానంతో ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు







**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 7 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు మార్చి 30వ తేదీ నుండి జరిగిన శ్రీవసు నామ సంవత్సర వసంతనవరాత్రి బ్రహ్మోత్స వాలు సోమవారం జరిగిన పూర్ణాహుతి, చక్రస్ధానంతో ముగిసినట్లు ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహనరావు ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. స్వామివారికి ఏకువజాముననే సుప్రభాత సేవ,ప్రాత:కాల అర్చనలు,యజ్ఞశాలలో నిత్య అనుస్థానములు,హోమములు చేసి"మహా పూర్ణాహుతి"కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత తొమ్మిది రోజులుగా విశేషపూజలు అందుకుంటున్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి యజ్ఞేశ్వర స్వామి ప్రీత్యర్థం వేద మంత్రోచారణాలతో సకలమానవాళికి శ్రేయస్సుకలగాలని కాంక్షిస్తూ ఈ పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు.అనంతరం ధ్వజ అవరోహణ నిర్వహించిధ్వజపతాకమునుఅవగతము చేసిగరుడస్వామికి షోడషోపచార పూజ లునిర్వహించినట్లుతెలిపారు.స్వామివారి పుష్కరిణి యందు స్వామివారి ప్రతినిధి అయిన"చక్ర పెరుమాళ్ళ"వారినిమేళతాళ ములతో తీసుకుని వెళ్లి గంగా పూజలు నిర్వహించి"చక్రస్నానం"ఆచరించారు. ఈ కార్యక్రమంలోధర్మకర్తఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,శ్రీవారి పుష్కరిణి నిర్మాణదాతగుదే వెంకటేశ్వరరావుదంపతులు,ఆలయపర్య వేక్షణధికారి కె విజయకుమారి,వేదపండి తులు,అర్చకులు,సిబ్బంది గ్రామస్తులు పాల్గొని పుష్కరణిలో పుణ్యస్నానములు చేశారు.ఉత్సవములను దిగ్విజయము చేయుటకు సహకరించిన శ్రీవకులమాత స్టేడియం నిర్మాణ దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మలకుమారి దంపతులు, అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు, పోలీసలు, సేవాసమితి, కోలాట బృంద సభ్యులకు, పాత్రికేయులకు ఆలయ ఈవో కే జగన్ మోహన్ రావు,చైర్మన్ శ్రీరామచంద్ర మూర్తి,శ్రీనివాస శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన తహశిల్దార్ వరలక్ష్మి, మండల కాంగ్రెస్ నాయకులు

■ **నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన, తహశిల్దార్, మండల కాంగ్రెస్ నాయకులు**





**వీపనగండ్ల ఏప్రిల్ 8 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన తహశిల్దార్ వరలక్ష్మి, మండల కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. అలాగే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామన్నారు. అలాగే తహశిల్దార్ వరలక్ష్మి, ఆధ్వర్యంలో బొల్లారం, సంగినేనిపల్లి, వీపనగండ్ల, ఆయా గ్రామాల నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పర్యటక శాఖ అధికారి కల్వరాల నరసింహ,డిప్యూటీ తహశిల్దార్ కే.కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, డీలర్ల సంఘం అధ్యక్షుడు బసవరాజు, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, వెంకటస్వామి, మీసాల మోహన్, ఆదయ్య, మోహన్, మునికొండ గోపి, భరత్ కుమార్ రెడ్డి, పెంటయ్య, ఎండి అఖిల్, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగబాబు కుమార్తె నిహారిక కారుకు తృటిలో తప్పిన ప్రమాదం

**కొత్తగూడెం ఏప్రిల్ 7 నవభూమి ప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్ సోదరుడు, ఎమ్మెల్సీ నాగబాబు కుమార్తె కొణిదల కారుకు తృటిలో ప్రమాదం తప్పిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిహారిక తల్లీ కుటుంబసభ్యులు, స్నేహితులతో కలసి శనివారం రాత్రి భద్రాచలం వెళు న్నారు. నిహారిక ఉన్న కారు కొత్తగూడెం బస్సు స్టాండ్ వద్దకురాగానే పొగలు ప్రారంభం అయ్యాయి. దీనితో ఆమె, స్నేహితులు కారు దిగారు. వెంటనే ఒక



ఆటో డ్రైవర్ నిహారిక రేంజ్ రోవర్ కార్ బానేట్ ఎత్తి బ్యాటరీ ప్లగ్ తీసేశారు. దీనితో పొగలు ఆగాయి. తల్లీ మరో బిఎం డబ్ల్యూ కారు ఉంది. మరో కారు లో భద్రాచలం వెళ్లారు. రేంజ్ రోవర్ కారును హైదరాబాద్ తరలించారు